


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్ Cell:9701249103



సంపుటి - 2 సంచిక -101 గురువారం 26 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## ఎమర్జెన్సీ చీకటి ఘట్టం



- ఏ భారతీయుడూ మర్చిపోడు: మోదీ
- ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు
- 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ

నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు. మిగతాది 2లో...

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

## ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

- మూడు నెలల సమయమిస్తూ తీర్పు
- చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పిటిషన్లు
- 2024 జనవరిలో ముగిసిన సర్పంచుల పదవీకాలం
- గడువు ముగిసినా ఎన్నికలు చేపట్టని ప్రభుత్వం
- అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల సమస్య
- ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలు విన్న న్యాయస్థానం
- సుప్రీం ఆదేశాలు ఎందుకు పాటించడం లేదని ఆగ్రహం
- వార్డు, డివిజన్ల విభజనకు నెల రోజుల సమయం
- మొత్తం స్థానిక ఎన్నికల ప్రక్రియకు మూడు నెలలు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు జారీ





## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

**కేబినేట్లో చర్చించకపోవడం విచారకరం**

**ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా**

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

న్యూఢిల్లీ,**జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. మిగతా 2లో...



## 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస

**ముఖ్యమంత్రి రేవంత్‌కి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ**

హైదరాబాద్, **జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ అభినందనలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047' దార్శనిక ప్రణాళిక తనను ఎంతగానో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. మిగతాది 2లో...



## నేటినుంచి నగరంలో బోనాల సందడి

**తొలిబోనం గోల్కొండతో ప్రారంభం**

**నెలరోజుల పాటు బోనాల జాతర**

హైదరాబాద్, **జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, **జూన్ 25, జర్నలిస్ట్ జర్నీ న్యూస్ :** తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మిగతా 2లో...



## అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

- యాక్సియం-4 మిషన్‌లో భారత వ్యోమగామి
- శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం
- ఫ్లోరిడా నుంచి ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా విజయవంతంగా నింగిలోకి
- శుభాంశు శుక్లాకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ అభినందనలు
- 14 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో బృందం సభ్యులు

భారత అంతరిక్ష యాత్రల చరిత్రలో మరో మైలురాయి ఆవిష్కృతమైంది. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా పయనమయ్యారు. ఈ అంతర్జాతీయ బృందానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. ఈ చారిత్రాత్మక ప్రయోగం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ శుభాంశు శుక్లాకు, మిషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

మిగతాది 2లో...

# భయాలకు తావులేదు

## పెట్టుబడులు పెట్టండి



- విజయవాడలో ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- గతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడటానికి నేతలు వెనుకాడేవారన్న సీఎం
- ప్రభుత్వ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని ఫిక్కీ కితాబు
- వెనుకబడిన ప్రాంతాల్లో అధిక ప్రోత్సాహకాలు అందిస్తామన్న ముఖ్యమంత్రి
- ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడి

**అమరావతి,జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు నెలకొల్పే పరిశ్రమలకు అధిక ప్రోత్సాహకాలు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను, ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆయన వివరించారు. గత ఐదేళ్ల పాలన తాలూకు చేదు అనుభవాలను పెట్టుబడిదారులు మరిచిపోవాలని, ఇకపై అలాంటి భయాలకు తావులేదని చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించేలా నూతన విధానాలు తీసుకొస్తున్నామని తెలిపారు.

మిగతాది 2లో...

# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ, "భారత్ నుంచి గ్రూప్ కెప్టెన్‌గా వెళ్లిన శుభాంశు శుక్లా భారత అంతరిక్ష చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. మీ ప్రయాణం పట్ల దేశం మొత్తం గర్వంగా, సంతోషంగా ఉంది. మీరు, యాక్సియం-4 మిషన్‌లోని ఇతర దేశాల వ్యోమగాములు 'వసుధైక కుటుంబం' అనే భావనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు. నాసా, ఇస్రో మధ్య నెలకొన్న శాశ్వత భాగస్వామ్యానికి ఈ మిషన్ అద్దం పడుతోంది. ఈ యాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు నిర్వహించే ప్రయోగాలు, శాస్త్రీయ అధ్యయనాలు భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ అంతరిక్ష యాత్ర విజయంపై స్పందించారు. భారత్, హంగేరీ, పోలాండ్, అమెరికా దేశాలకు చెందిన వ్యోమగాములతో కూడిన ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారని ప్రధాని మోదీ అన్నారు. కోట్లాది మంది భారతీయుల కలలు, ఆశలు, ఆకాంక్షలను శుభాంశు తనతో పాటు మోసుకెళ్లారని ఆయన అభివర్ణించారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా



కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన నిమిషాలకే, వ్యోమగాములు ప్రయాణిస్తున్న వ్యోమనౌక రాకెట్ నుంచి విజయవంతంగా విడిపోయి, భూకక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 28 గంటల ప్రయాణం అనంతరం, గురువారం సాయంత్రం 4:30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఈ వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కానుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలక ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షం నుంచే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో, పాఠశాల విద్యార్థులతో, ఇతర ప్రముఖులతో సంభాషించనున్నారు. ఈ యాత్ర ద్వారా అంతరిక్ష విజ్ఞాన రంగంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రేర్ ఎర్త్ ఎగుమతులపై, పారిశ్రామిక రంగాభివృద్ధిపై..

రేర్ ఎర్త్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో తెలంగాణ తయారీ రంగంపై తీవ్ర ప్రభావం చూపు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖమంత్రి అశ్విని వైష్టవ్‌తో శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ ఆంక్షల విషయంలో తక్షణ జోక్యం కా వాలని కోరారు. పలు ప్రముఖ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహ నాల తయారీ కంపెనీలు రేర్ ఎర్త్ మాగెట్లు, కీలక ముడి పదార్థాలు, రసాయనాల దిగుమతుల్లో చైనాపై ఆధారప డటం వల్ల తీవ్ర అవరోధాలు ఎదుర్కొంటున్నామని తెలిపా రు. ప్రస్తుత పరిస్థితి ఉత్పత్తి స్థాయితోపాటు ఉపాధి అవకా శాలపైనా ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభి వృద్ధికి కేంద్రం సహకారం అందించాలని పీయూష్ గోయల్ ను కోరారు. పలు ఇండిస్ట్రీయల్ కారిడార్ల అభివృద్ధి వివ రాలు ఆయనకు తెలిపారు. జహీరాబాద్‌లోని ఇండిస్ట్రీయల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలకు రూ.400 కోట్ల నిధులు పీఎం గతిశక్తి పథకం కింద మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్-వరంగల్ ఇండిస్ట్రీయల్ కారిడార్ (హెచ్‌డబ్ల్యూఐసీ) నిలిచిపోయిందని, అందులో భాగమైన ఫార్మా సిటీని ప్రభుత్వం ఇప్పుడు 'ఫ్యూచర్ సిటీ'గా అభివృద్ధి చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి సహా పలు నోడ్స్‌కు కేంద్రం నిధులు విడుదల చేయాలని కోరారు. కేంద్రం ప్రతిపాదించిన 100 పారిశ్రామిక పార్కుల పథకంలో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇప్పటికే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ అభిప్రాయాలు పంపినట్టు గుర్తు చేశారు.

హైదరాబాద్‌లో జాతీయ డిజైన్ సెంటర్ (ఎన్‌డీసీ) ఏర్పాటు చేస్తే దేశవ్యాప్తంగా డిజైన్ థింకింగ్‌కు కేంద్రంగా మారుతుందని వివరించారు. ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేస్తోందని, కేంద్రంతో కలిసి వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధనలో రాష్ట్రం ముందుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు గతంలో కేటాయించిన భూములపై నెలకొన్న సమస్యలను పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ విషయంపై కేంద్ర భారీ పరిశ్రమల శాఖమంత్రి కుమారస్వామితో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. 1960ల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు హైదరాబాద్ చుట్టుపక్కల విలువైన భూములను భారీ ఎత్తున రాయితీ ధరలకే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిందని గుర్తుచేశారు. కాలక్రమంలో వాటిలో అనేక సంస్థలు మూతపడి, ఉత్పత్తులు నిలిచిపోయాయని తెలిపారు. అటువంటి భూములను ప్రస్తుతం వాణిజ్య పరంగా వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

జిల్లాల్లోని ముఖ్యమైన సీపీఎస్‌యూల పరిధిలోని భూకేటాయింపుల వివరాలు

%-% హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, మేడ్చల్-మల్కాజిగిరి %-% 324.87 ఎకరాలు

%-% హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ లిమిటెడ్, సంగారెడ్డి %-% 126.33 ఎకరాలు

%-% ఐడీపీఎల్, మేడ్చల్-మల్కాజిగిరి %-% 551.03 ఎకరాలు

హెచ్ఎంటీ, మేడ్చల్-మల్కాజిగిరి %-% 888.05 ఎకరాలు

%-% సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), ఆదిలాబాద్ %-% 2,272.85 ఎకరాలు

%-% ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, ఎద్దుమైలారం, సంగారెడ్డి %-% 3,020 ఎకరాలు

ఈ భూములు ఉపయోగంలో లేకపోవడంతో పాటు పెట్టుబడులు ఉపసంహరించుకుంటుండటం, ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేకపోవడం రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని మంత్రి స్పష్టం చేశారు. సరైన పరిహారం లేకుండానే భూములను ప్రయివేట్ కంపెనీలకు బదిలీ చేయడం రాష్ట్రానికి నష్టమని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# నేటినుంచి నగరంలో బోనాల సందడి

(మొదటి పేజి తరువాయి)



నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరుగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

# కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'



**న్యూఢిల్లీ, జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

**హైదరాబాద్, జూన్ 25(జర్నలిస్ట్ వార్త):**

తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబం ధించిన తుది తీర్పును న్యాయస్థానం బుధవారం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించింది. 2024 జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగిసింది. గడువు ముగిసి ఒకటిన్నరేళ్లయినా ఎన్నికలు నిర్వహించకపోవడంపై న్యాయస్థానంలో ఆరుపిటిషన్లు దాఖలు అయ్యాయి. సర్పంచ్ల పరిపాలన లేక గ్రామాల అభివృద్ధి వెనుకబడుతోందని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపించాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలపై తీర్పును జస్టిస్ టి .మాధవిదేవి వెలువరించారు. తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండాప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను స్పెషల్ అధికారు లకు అప్పగించడం, రాజ్యాంగానికి, తెలంగాణ పంచాయ తీరాజ్ చట్టాలకు విరుద్ధం అని పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్ల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..**

కాగా, ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపిన అనంతరం ప్రక్రియ పూర్తి చేయడానికి మరో రెండు నెలల సమయం పడుతుందన్నారు.

**రిజర్వేషన్ల ఖరారుతో పాటు**

దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోక పోతే స్టేట్ ఎలక్షన్ కమిషన్ చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. దీనికి న్యాయవాది సమాధానమిస్తూ రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి వచ్చే మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వ హించాలని తీర్పును వెలువరించారు.

# ఎమర్జెన్సీ చీకటి ఘట్టం

**● ఏ భారతీయుడూ మర్చిపోడు: మోదీ**

(మొదటి పేజి తరువాయి)

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# భయాలకు తావులేదు




(మొదటి పేజి తరువాయి)

"ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ పరిశ్రమలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి, విశాఖ కేంద్రంగా సీ-కేబుల్ కూడా ఏర్పాటు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మంచి అవకాశాలు ఉన్నాయని, అమరావతి పరిసరాల్లో కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్స్‌పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి జరగాలని, ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందించి, పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడమే తన లక్ష్యమని చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో ఐటీతో అభివృద్ధికి బాటలు వేశామని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై దృష్టి సారించామని చెప్పారు. టెక్నాలజీ ద్వారా సామాన్యులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు వచ్చి, సామాజిక బాధ్యతగా పేదలకు సాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస

(మొదటి పేజి తరువాయి)

ఈ బృహత్తర లక్ష్య సాధనకు తమవంతు సహకారం అందిస్తామని కూడా బ్లెయిర్ హామీ ఇచ్చారు. కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఆ భేటీ సందర్భంగా, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' గురించి రేవంత్ రెడ్డి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడం వంటి కీలక లక్ష్యాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఈ చర్చల నేపథ్యంలోనే టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ సంస్థకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' రూపకల్పన, దాని సమర్థవంతమైన అమలుకు సంబంధించి ఇరు పక్షాల ప్రతినిధులు ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను కూడా మార్చుకున్నారు. తాజాగా, ఈ ఒప్పందం, చర్చల కొనసాగింపుగా టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికత పట్ల తన ప్రగాఢమైన అభినందనలు వ్యక్తం చేస్తూ, ఈ లక్ష్య సాధనలో తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను బ్లెయిర్ కొనియాడారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

(మొదటి పేజి తరువాయి)

ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జోరు వాన కురిసింది,,,

## రైతన్న మోము లో ఆనందం కలిగింది

**సత్తుపల్లి/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వర్షం కురుస్తుంది. సత్తుపల్లి మండలం లో బుదవారం మధ్యాహ్నం నుండి వాన కురవడం మొదలైంది. ఇన్ని రోజులు వాన జాడ లేక వ్యవసాయ పనులకు మొదలు పెట్టినప్పటకి వాన చినుకు లేక దిగాలు గా ఉన్న రైతన్నలు కురిసిన వర్షాలకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షం రాక తో పొలాల్లో పత్తి విత్తనాలు విత్తుకున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల నుండి రైతన్నలను ఊరిస్తున్న వర్షం.. మబ్బులు పట్టి చిరుజల్లులు కురిసి ఆగిపోయేది. కానీ ఈ రోజు కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు మోము లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారుమల్లకు కూడా ప్రాణం పోసినట్లై అని ఇక ధైర్యం గా వ్యవసాయ పనులకు సిద్ధం కావొచ్చని తెలిపారు. బుదవారం మధ్యహ్నం నుండి సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వాన కురుస్తూనే ఉంది.



# రైతుల అభివృద్ది కి బ్యాంక్ లు దోహదపడాలి

## సహకార బ్యాంక్ నూతన బ్రాంచ్ లు ప్రారంభించిన మంత్రి తుమ్మల





**సత్తుపల్లి/జూన్25(జర్నలిస్ట్ వార్త):** రైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, బుధవారం వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సహకార బ్యాంకు బ్రాంచీలు స్థానిక రైతాంగానికి మేలు చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా, ధాన్యం కొనుగోలు, బోనస్, పంట నష్ట పరిహారం వంటి వివిధ కార్యక్రమాలను సకాలంలో అంద చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసిబి డిజి ఎం వేణుగోపాల్ రావు, సర్వేశ్వరరావు, ఏజిఎం చందు రావు, మేనేజర్లు నాగలక్ష్మి, రజిత, అలీమ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునిటే సమస్య తీర్చండి





**తల్లాడ/జూన్25(జర్నలిస్ట్ వార్త):** త్రాగునిటీ సమస్య తీర్చాలని జమలయ్య, మహేష్, సీతయ్య, నరసరావు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూతల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం లో రజక కాలనీ ఆభరణంలో మురికి నీరుతో దాహం తీర్చుకుంటునపరిస్థితి నెలకొందన్నారు. హ్యాండ్ బోరు లోపలికి మురికి వాటర్ ప్రవహిస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలం రావటంతో, డెంగు మలేరియా అనేక వ్యాధులు వస్తుంటాయని గ్రామ ప్రజలు చేతి పంపు శుభ్రంగా ప్లాట్ఫారం కట్టించి నీరు బోరులోకి దిక్కుకుండా చూడాలని గ్రామ ప్రజలు వేడుకొంటూ నమన్నారు. ఈ సమస్య పైసెక్రెటరీ మొరపెట్టుకుంటున్నా గ్రామ సమస్యలను డ్రైనేజీ పూడిక తీయక చెత్త చెదారం రోడ్డు పైకి చేరుతుందాన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరించాలన్నారు. రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. బిల్లుపాడు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం ఉంటుందని వేలపోలు కృష్ణ అన్నారు. డ్రైయిన్లను శుభ్రం చేయడం లేదు, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టా లేదు రోడ్లను, డ్రైయిన్ లను శుభ్రం చేయట్లేదని ఆగ్రహం వ్యక్తిత్వం చేశారు. ఈ ప్పటికైనా గ్రామ ప్రజలు,సురక్షతమనైనా మంచినీరు అందించాల్సిందిగా కోరారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**రాయపర్తి/జూన్25(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తూరు గ్రామంలోకి నిరుపేద కుటుంబాలకు చెందిన కందికట్ల కొమురమ్మ, చెట్టే దేవేరాజ్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్,మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి గ్రామ పార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్,పాక్స్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్,పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డు సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# మోడీ పాలనలో అమలు అవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కోరబోయిన కుమార స్వామి

**నర్సంపేట/జూన్25(జర్నలిస్ట్ వార్త):** మోడీ పాలనలో అమలు అవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడాలనిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కోరబోయిన కుమార స్వామి అన్నారు. 1975 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వ్యతిరేక దీనంగా సిపిఎం పట్టణ కమిటి సభ్యులు కామ్రేడ్ గడ్డమిది బాలకృష్ణ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయినకుమార స్వామి మాట్లాడుతూ 1975జూన్ 25న నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను నిర్బంధించి నెలల తరబడి జైల్లో పెట్టారని, ప్రధానంగా సిపిఎం నాయకులపై తీవ్ర నిర్బందం ప్రయోగించారని అన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేశాయని పోరాటాలకు తలొగ్గి 21నెలల అమలులో ఉన్న ఎమర్జెన్సీనీ ఎత్తివేశారని అన్నారు. గత



10సంవత్సరాలుగా దేశంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వము ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాశి, ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను జైల్లో పెడుతూ నిర్భందన్ని ప్రయోగిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ నీ దేశంలో అమలు చేస్తూ, దొంగే దొంగా దొంగా అన్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రకటనలు ఇవ్వడం మోడి దివాలాకోరుతనానికి నిదర్శనం అని, నాటి ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మాట్లాడే నైతిక అర్హత మోడీకి లేదని అన్నారు .నాటి మన నాయకులు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రజలను పొరటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్రి ఆంజనేయులు,. అన్వర్, కందికొండ రాజు, కార్తీక్, అనీల్, ఫరీద, విజయ, స్వప్న, నాగమణి, రుద్రప్రు లక్ష్మి . శ్రీనివసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియజేయాలి

**మధిర/జూన్25(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియజేయాలనిబీజేపీ నాయకులు చిలువేరు సాంబశివరావు, అన్నారు. బుధవారం మధిరలో బీజేపీ పార్టీ కార్యాలయంలో మధిర టౌన్ రూరల్ అధ్యక్షులు, శివరాజు సుమంత్, గడ్డం శ్రీహరి చౌదరి అధ్యక్షతన జరిగిన.ప్రజాస్వామ్యహత్య దినోత్సవం కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ,స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఓ చీకటి ఘట్టం.ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నియంత ఇందిర ప్రయత్నించిన వైనం.ఆ నియంతృత్వ విధానాలను ఎదిరించి తిరిగి ప్రజాస్వామ్యం వ్యవస్థను పట్టాలకు ఎక్కించిన ఘనత దేశ ప్రజలదే. అని అన్నారు,జూన్ 26వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అరెస్టులు




ప్రారంభమయ్యాయి.దేశంలో ఒక రకమైన భయానక వాతావరణం ఏర్పడింది.నోరువిప్పితే ఏమి చేస్తారోనన్న భయం అంతటా వ్యాపించింది.
ఇందిరాగాంధీకి పూర్తి సహకారం అందించినవారు సి.పి.ఐ పార్టీకి చెందిన కమ్యూనిస్టులు.కాంగ్రెస్ పార్టీ నాయకులను కూడా ఇందిరాగాంధీ నమ్మలేదు. దేశవ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, ఆర్ ఎస్ ఎస్, వి హెచ్ పి తదితర సంస్థల ప్రతినిధులను అరెస్టు చేశారు.1977 మార్చి 16, 17, 19 తేదీలలో దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంటు నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది. ప్రజలు పెద్ద సంఖ్యలో బారులు తీరి రాజ్యాంగబద్ధంగా తమకు లభించిన 'ఓటు' అనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించారు నియంత ఇందిర ను ప్రజలు తీరస్కరించారు,ఆనాటి చీకటి రోజులను, కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియపర్చాలని కార్యకర్తలకు దిశనిర్దేశం చేయటం జరిగింది,ఈ కార్యక్రమం లో రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, సోమేశ్వరావు,బియ్యవరపు రామకృష్ణ, మాదిరాజ్ సాయి, పబ్బతి సురేష్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**-ఎంఈఓ శ్రీనివాస్**

**రాయపర్తి/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాత్మ స్కూల్ ను బుధవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ రూమ్,క్లాస్ రూమ్,టాయిలెట్స్ లను పరిశీలించారు.స్కూల్ బస్ ల ఫిట్ నెస్ గురుంచి పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు తప్పని సరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ ల్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.




# రేషన్ కార్డుల నవీకరణ, సభ్యుల జోడింపు ప్రత్యేక డ్రైవ్

**ఖమ్మం/జూన్ 25(జర్నలిస్టు వార్త):** జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, ఐ ఎ ఎస్ . ఆదేశాల మేరకుఖమ్మం జిల్లాలో రేషన్ కార్డుల సమాచారం నవీకరణ, కొత్త కుటుంబ సభ్యుల జోడింపు, ఈ కెవైసి పూర్తి చేసే లక్ష్యంతో జూన్ 26, 2025 నుంచి జూలై 15, 2025 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుంది.

అందుబాటులోనున్న సేవలు:

1. కొత్త పిల్లల పేర్లను రేషన్ కార్డులో చేర్చడం.
2. పెళ్లి ద్వారా కుటుంబంలో చేరిన సభ్యుల జోడింపు.
3. వేరుగా మారిన కుటుంబ సభ్యుల తొలగింపు.
4. ఆధార్, పేరు, వయస్సు వంటి వివరాలలో మార్పులు.
5. మొత్తం కుటుంబ సభ్యులకు ఇ కెవైసి పూర్తి చేయడం.

**దరఖాస్తు చేసేందుకు లభించే కేంద్రాలు:**

1.మీ సేవా కేంద్రం
2.తహసీల్దార్ కార్యాలయం
3.జిల్లా సివిల్ సప్లై కార్యాలయం (ఖమ్మం)



**అవసరమైన డాక్యుమెంట్లు:**

1.ఆధార్ కార్డులు (అందరి సభ్యులవి)
2.పిల్లల జనన సర్టిఫికెట్
3.పెళ్లి ధృవీకరణ పత్రం లేదా ఆధారాలు
4.నివాస రుజువు (ఈబి బిల్లు/వోటర్ ఐ డి/రేషన్ కార్డు)
5.కొత్త సభ్యులకు ఫోటోలు

**ప్రజలందరికీ గమనిక:**

ఈ ప్రక్రియ ఉచితం. బ్రోకర్లకు డబ్బులు ఇవ్వవద్దు. ఎవరి వద్దైనా డబ్బు అడిగితే లేదా అక్రమంగా ప్రవర్తించినా, వెంటనే ఫిర్యాదు చేయండి.

**- ఫిర్యాదులకు , సమాచారానికి:**

జిల్లా సివిల్ సప్లై కార్యాలయం, ఖమ్మం:
80083 01458
తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హెల్ప్‌లైన్: 1800 425 00333 రాష్ట్ర రేషన్ హెల్ప్‌లైన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎ): 1967
వెబ్‌సైట్: **https://epds.telangana.gov.in**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తెలిపారు: "ఈ డ్రైవ్‌లో ప్రజలు చురుగ్గా పాల్గొని వారి రేషన్ కార్డులను సక్రమంగా అప్‌డేట్ చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే న్యాయ హక్కులను పొందేలా ముందుకు రావాలి. ఎవరి హక్కులు ఎప్పటికీ తప్పకూడదు.చూసుకోవాలి

# ఇద్దరు కొడుకులు ఉన్న అనాధగా

# గ్రామపంచాయతీ వరండాలో వృద్ధతల్లి

## అధికారులు న్యాయం చేయాలంటు వేడుకోలు..

**చెన్నారావుపేట/జూన్25(జర్నలిస్ట్ వార్త):** ఇద్దరు కుమారులు ఉన్నప్పటికీ అనాధలా ఓ వృద్ధ తల్లి గ్రామ పంచాయితీ వరండాలో కాపురం ఉంటూ కాలం వెళ్లబుచ్చుతున్న సంఘటన చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే వెల్ది లచ్చమ్మ 75 ఆమెకు ఇద్దరు కుమారులు. ఎవరికి వారు వేరు వేరు ఇల్లులు కట్టుకున్నారు.తమ ఇల్లు పూర్తయిన తర్వాత తనకు నివాసం కల్పిస్తానని తెలపడంతో ఆ తల్లి వేరొకరి ఇంట్లో కిరాయికి ఉంటూ ఇన్ని రోజులు జీవనం కొనసాగించింది.కొన్ని రోజుల క్రితం కిరాయికి ఉన్నవారు వృద్ధాప్యం రావడంతో కొన్ని కారణాలవల్ల ఇంటి యజమాని వెళ్ళిపో అనడంతో తనకు నివాసం కల్పించమని కొడుకులను అడగగా. ఎవరు స్పందించక పోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఆ తల్లి తను ఎక్కడ ఉండాలో తెలియక



గ్రామపంచాయతీ కార్యాలయంలోని వరండాలో ఉంటూ గత కొంతకాలంగా కాలం వెల్లబుచ్చుతుంది..తనకు న్యాయం చేయమని అధికారులను వేడుకుంటుంది. వృద్ధురాలు సుమారు



నాలుగు రోజుల నుండి గ్రామపంచాయతీ కార్యాలయంలోని నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు . వృద్ధురాలికి న్యాయం జరిగే లా అధికారులు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం రుచికరంగా తయారు చేయాలి**

**-డ్రగ్స్ కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి**

**-జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/జూన్25(జర్నలిస్ట్ వార్త):** మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి మాట్లాడుతూలి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని,




ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని, పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరు ను పరిశీలించి, ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది, ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంప్రసాద్, డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు.

## - మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





**ఖమ్మం బ్యూరో/జూన్25(జర్నలిస్ట్ వార్త):** నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావుఅన్నారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నారు.మంత్రి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్దతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూలి డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు.



మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు.నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**రాయపర్తి/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని పేర్కవేడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల కో ఇన్చార్జ్ వశపాక కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మండల ఇన్చార్జి జిల్లా దర్గయ్య సమక్షంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గారే ప్రవీణ్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా గారే కృష్ణ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా తాటికాయల మహేందర్ మాదిగ,కార్యదర్శిగా వేల్పుల అనిల్ మాదిగ, కోశాధికారిగా గారే సంతోష్ మాదిగ, సభ్యులుగా నక్క శేఖర్ తాటికేయాల పెద్ద మహేందర్, అయిత రాజు, గారే రాంబాబు లను ఎన్నుకున్నారు.అనంతరం ఎం ఎస్ పి నూతన గ్రామ అధ్యక్షులుగా గారే సోమయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా గారే నాగయ్య మాదిగ,ప్రధాన కార్యదర్శిగా వేల్పుల యాకయ్య మాదిగ, కార్యదర్శిగా వేల్పుల స్వామి మాదిగ,సహాయ కార్యదర్శిగా బందు రాజు మాదిగ,సభ్యులుగా గారే బ్రహ్మయ్య మాదిగ,తాటికాయల వెంకటయ్య, అయిత కొమురయ్య, చిన్న గారే రాజు,గారే సాయిలు, వేల్పుల రంగయ్య,గారే బుచ్చయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి వైన్స్ షాప్ ను తరలించాలని గ్రామస్తుల ఆగ్రహం...

**యువత చెడిపోవడానికి వైన్స్ షాప్ ఏ కారణం అంటున్న గ్రామస్తులు...**




**చెన్నారావుపేట/జూన్25 (జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ ఉండడంవల్ల గ్రామ యువత చెడు అలవాట్లకు,మద్యానికి బానిసలై బలైపోతున్నారని గ్రామంలోనీ పలు సంఘాల, రాజకీయ నాయకులు యువకులు, ఉద్యోగులు వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు గ్రామ పెద్దలు ఆరోపిస్తున్నారు.. తక్షణమే ఈ వైన్ షాపును తరలించాలని లేనిచో ఆందోళనకైనా వెనకాడబోమని పలు సందర్భాల్లో ఈ విషయంపై చర్చించడం జరిగిందని అంటున్నారు. ఇటీవల కాలంలోనే యువత మద్యానికి అలవాటు పడి యాక్సిడెంట్ రూపంలో మరణించడం జరిగిందని అంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పరంగా ఎక్సైజ్ శాఖ స్పందించి తగిన చొరవ తీసుకుని వైన్ షాప్ ను తరలించాలని అంటున్నారు.

# ఆక్రమణకు గురైన స్మశాన వాటిక స్థలం కాపాడాలంటూ వినతి పత్రం



**చెన్నారావుపేట/జూన్25(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎస్ సి కాలనిలో ఉండబడినటువంటి సర్వే నంబర్ (356/174) 3 ఎకరాల పై చిలుకు భూమిని ఆక్రమణ గురైందని ఎస్సీ కాలనీ చెందిన గ్రామ పెద్ద బర్ల దేవదాస్, సాదు నర్సింగరావు ఆధ్వర్యంలో చెన్నారావుపేట తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం వారు మాట్లాడుతూ దరఖాస్తును స్వీకరించి న తాసిల్దార్ వారం రోజులలో పరిష్కారం చూపుతనని హామీ ఇవ్వడం జరిగిందని. సమస్య పరిష్కారం కానీ తదుపరి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకులపెల్లి ఉప్పాలయ్య,బర్ల స్వామి,నర్మెట్ట సాంబయ్య, సాధు రాజు, సింగిరెడ్డి అనిల్, జంగిలి రాజేష్,మధాశి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి



**రాయపర్తి/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు.సీసీ కెమెరాలు పని తీరును ఎస్ఐ రాజేందర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి సేవలు అందించాలని అన్నారు. మండలంలో ఏలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాసరావు

# 27వ తేదీన క్రీస్తు జ్యోతి కళాశాలలో ఉచిత జాబ్ మేళా





**తల్లాడ/జూన్25(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో క్రీస్తు జ్యోతి కళాశాల మరియు డాన్ బాస్కో దిశ యాజమాన్యం సంయుక్తంగా ఉచిత జాబ్ మేళాని నిర్వహిస్తున్నారు 27వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు రెడ్డిగూడెం స్టేజి దగ్గర గల క్రీస్తు జ్యోతి కళాశాలలో దిశ జాబ్ మేళా జరుగుతున్నదని క్రీస్తు జ్యోతి కళాశాల యజమాని మరియు డాన్ బాస్కో దిశ జస్టిన్ , పత్రిక విలేకరులకు తెలియజేసినారు 10వ తరగతి ఇంటర్ డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ పీజీ కోర్సులు పూర్తిచేసి 18 సంవత్సరాల పైన 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన విద్యార్థినే విద్యార్థులను ఈ జాబు మేళాలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు సుమారుగా 25 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు అనగా ఐసిఐసిఐ బ్యాంకు హెచ్డిఎఫ్సి బ్యాంకు జిఎంఆర్ లాంటి కంపెనీల ప్రతినిధులు హాజరవుతారు కావున ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8310133469, 91 98498 78265 ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి

# స్థానిక ఎన్నికల తర్వాతే రాజీవ్ యువ వికాసం!

**సత్తుపల్లి/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):**ఈ నెల 2న ప్రారంభం కావలసిన రాజీవ్ యువ వికాసం పథకం వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే స్థానిక ఎన్నికల తర్వాత అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. లబ్ధిదారుల ను గ్రామ సభలలో ఎంపిక చేయాలని భావిస్తున్నట్లు సమాచారం, కాగా ఈ పథకం కోసం 16,27,584 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం 493234 యూనిట్లను మంజూరు చేసింది. రూ. లక్ష లోపు యూనిట్ల తో మొదలుపెట్టి చివరగా రూ.4లక్షల యూనిట్లను అందివ్వాలని భావించింది.




# పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలు పునః ప్రారంభం



**నర్సంపేట/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను పున ప్రారంభించినట్లు బుధవారం నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ మాట్లాడుతూ నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆధార్ నమోదు ఉచితం మరియు ఆధార్ లో డెమోగ్రాఫిక్ సవరణలకు 50/- , బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం మరియు 16సం పైబడిన వారికి 100/-,ఆధార్ ప్రింట్ కొరకు 30/- ఛార్జ్ చేస్తున్నట్లు పేర్కొనడం జరిగింది.ఆధార్ కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసు లో సంప్రదించగలరని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి. ఏ రాజన్, ఎం టి ఎస్ రాజు మరియు పోస్టల్ సిబ్బంది ప్రదీప్,సంపత్, షాబుద్దిన్, క్రిష్ణ కిషోర్,నాగేందర్,తిరుపతి,రవి, అనూష పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప

## మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ



**వర్ధన్నపేట/జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప సూచించారు. ఈ నెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.గంజాయి, డ్రగ్స్, గుట్క, ధూమపానం, ఆన్ లైన్ బెట్టింగ్ మోసాలు బారిన పడవద్దని,సెల్ ఫోన్ కు ఎక్కువ అడిక్ట్ కావద్దని సూచించారు.యువత సైబర్ మోసాల బారిన పడవద్దని,ఏదైనా మోసం జరిగితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలని తెలిపారు. గంజాయి,గుట్కా, డ్రగ్స్,మత్తు పదార్థాలకు,మాదక ద్రవ్యాలకు, దూమపానంకు దూరంగా ఉంటామని కాలేజీ,హై స్కూల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమారస్వామి, దేవయ్య, రోహిణి, అశోక్, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఆశయాలను ప్రజలకు తీసుకెళ్లాలి

## తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డుల పంపిణీ -స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్

**ధర్మసాగర్/జూన్ 25 (జర్నలిస్ట్ వార్త):** టిడిపి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని రాంపూర్ గ్రామంలో టిడిపి సభ్యత కార్డులను బుధవారం పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాగా తెలంగాణ లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ను టీఎస్ గా ఏర్పాటు చేసి తెలంగాణ అన్ని జిల్లాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేశారు రెండవసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ను టీఎస్ గా ఉన్నదాన్ని టీజీ గా మార్పు చేశారు 5.77 కోట్లతో అన్ని జిల్లాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేస్తామంటున్నారు, ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలు ఏమైపోవాలని అన్నారు.రాష్ట్రంలో బడ్జెట్ లేదని మీరే అంటారు టీఎస్



పీజీ గా మార్చడము వలన ప్రజా ధనం వృధా అయ్యింది ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చడం వలన 5.77 కోట్ల ప్రజల సొమ్ము వృధానే కదా ఇదేనా ప్రజా పరిపాలన అంటే ప్రజల సొమ్ము దుర్వినియోగం తప్ప చేసింది ఏమి లేదు అని అన్నారు.రేపు ఇంకో ప్రభుత్వం వస్తది వాళ్ల కూడా ఇలా మార్చుకుంటూ పోతే పరిస్థితి ఏంటి ఒక్కసారి ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మరియు ప్రజలు ఆలోచించవలసిందిగా తెలియజేస్తున్నాము మేము తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటుకు వ్యతిరేకము కాదు తెలంగాణ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు అక్షరాలు మార్చడం కాదు విగ్రహాలు మార్చడం కాదు నేటి యువత రేపటి మన సంపద అనే చదువుకున్న యువతకు నైపుణ్య శిక్షణలు ఇప్పించండి ఉద్యోగ అవకాశాలు కల్పించండి ఉద్యోగాలు ఇవ్వండి లేదా బ్యాంకులకు లింకు లేకుండా డైరెక్ట్ గా రుణాలు మంజూరు చేయండి వారి జీవనోపాధికి తోడ్పడండి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి ఇంకా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# విద్యా హక్కు చట్టం అమలు చేయండి

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ - వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్

**రంగారెడ్డి జిల్లా/జూన్ 26(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం జర్నలిస్ట్ వార్తతో మాట్లాడు రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిచాలని, విద్యా హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి పనిచేశారు.రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) సుసింద్ర రావ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతోపాటు డొనేషన్లు, వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని తీవ్ర ఆర్థిక భారం పడుతుందని



చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుంచి వెళ్లగొట్టడం, హాల్ టికెట్లు, టీసీలు ఇవ్వక పోవడం వంటి దుర్మార్గపు చర్యల కు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా హక్కు చట్టం సమర్థవంతంగా ఎందుకు అమలు చేయడంలేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంటెపాక శ్రవణ్ కుమార్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్, ముచర్ల మల్లేశ్, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రామగళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు మాధగోని సత్యం, ప్రవీణ్, మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిపిజె శ్రీధరన్ తదితరులు పాల్గొన్నారు

# యువతనునిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం.

**మాదకద్రవ్యాల రవాణాను అడ్డుకుకట్టకు సమిష్టి కృషి అవసరం.**

**సరదాగా అలవాటుపడిన వడిమాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు.**

**మిషన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన ర్యాలి.**

**ఎస్సై ఎ సురేష్,**



**వేలేరు/జూన్25(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మాదకద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవితవ్యం అందకార మవుతోందని వేలేరు ఎస్సై ఎ సురేష్ అన్నారు. మిషన్ వరివర్తన నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని వివిధపాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి గ్రామంలో మాదక ద్రవ్యాల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాలైన డ్రగ్స్, గంజాయి, కొకైన్ తదితర మాదకద్రవాయలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఎస్సై ఎ సురేష్ మాట్లాడుతూ నేడు మాదకద్రవ్యాలు చాక్లెట్, బిస్కెట్ రూపంలోకూడా వివిధ షాపులలో అమ్మకాలు జరుపడం జరుగుతోందని వీటి పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులను అప్రమత్తం చేయాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందని అన్నారు. యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదర్థాలను సేవించి వాటికి బానిసలై బంగారు భవిస్యత్తును నాశనం చేసుకోవద్దని, కన్న తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలంటే ఉన్నత విద్యతోపాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. అశాశ్వత ఆనందాలకు అలవాటువడి కన్నతల్లిదండ్రులకు శోకం మిగిల్చవద్దని ఈమాదక ద్రవ్యాల రవాణాను అడ్డకట్టకు మనమందరం సమిష్టి కృషిచేయాలని



లేదంటే రాబోయే రోజులలో దేశభవిష్యత్ అందకారమయంగా మారుతుందని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూతురి చేతిలో హత్యకు గురైన అంజలికి నివాళి

## స్వగ్రామం ఇనుగుర్తిలో అంత్యక్రియలు పూర్తి

మహబూబాబాద్, **జూన్ 25(జర్నలిస్ట్ వార్త):** కూతురి చేతిలో హత్యకు గురైన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారిణి అంజలి మృతదేహానికి సాంస్కృతిక శాఖ కళాకారులు,డిపీఆర్ఓ రాజేందర్ ప్రసాద్ నివాళ్ళు అర్పించారు. స్వగ్రామం ఇనుగుర్తి గ్రామంలో అంజలి అంతిమయాత్రలో కళాకారులు, జేఏసీ నాయకులు, కుల సంఘాలనాయకులు పాల్గొన్నారు. తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను అంజలి కుటుంబ సభ్యులకు డీపీఆరోఓ రాజేందర్ ప్రసాద్ అందచేశారు .. అంజలి మృతదేహానికి నివాళులు అర్పించారు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్. అంజలి చిన్న కూతురు మనస్విని మాట్లాడుతూ అమ్మను చంపిన ఆ ముగ్గురిని వదలొద్దని ఉరితీయాలని ప్రభుత్వాన్ని కోరింది. అమ్మను చంపిన మా అక్క..శివ, వాళ్ళ తమ్ముడికి ఉరి శిక్షపడాలి.. మాకు న్యాయం చేయాలి.. మా కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి.. సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు సీతక్క, కొండా సురేఖకు దండంపెడుతున్న.. ఆ ముగ్గురిని వదలొద్దని వేడుకుంది. పోలీసులు కస్టడీలో ఉన్న శివను వదిలేయడం వల్లనే శివ బయటకు వచ్చి అమ్మను చంపాడని మనస్విని అరోపించింది. సాంస్కృతికశాఖ కళాకారులు గిద్దె రామనర్సయ్య మాట్లాడుతూ.. హత్యకు గురైన అంజలి కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి.. అంజలి చిన్న కూతురు మనస్వినిని ప్రభుత్వమే చదివించి..ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.. అంజలి కుటుంబానికి సాంస్కృతికశాఖ కళాకారుల తరపున తరుపున..5 లక్షల రూపాయల ఇస్తున్నామని తెలిపారు. అంజలిని హత్య చేసిన ముగ్గురిని వదిలి పెట్టవద్దన్నారు. అంజలి కుటుంబాన్ని రేవంత్ సర్కార్ అదుకోవాలని కోరారు.. అంజలి చిన్న కూతురు మనస్వినిని ప్రభుత్వమే చదివించాలని విజ్ఞప్తి చేశారు.

--------